بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 16.06.2017 (TELUGU)**

**అబద్ధము వంటి మరో నీచనమైన వస్తువు లేదు**

**అబద్ధము కూడ ఒక విగ్రహమే. దానిని నమ్ముకునే వ్యక్తి దేవున్ని నమ్మడు. కనుక అబద్ధము చెప్పడంతో దేవుడు కూడ దూరమగును. పవిత్రుడగుటకు అబద్ధము, ఇతర ప్రతి రకమైన అన్యారాధనను మానవుడు వీడుట అనివార్యము. గర్వము నుండే షైతాన్ వచ్చెను, షైతాన్‌గా మార్చును. దీనిని మానవుడు వీడనంత వరకు సత్యస్వీకరణ, దైవ శుభ మార్గములో అవరోధముగా మారును**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 16.06.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

దైవభీతికి ప్రవర్తనలు అనివార్యమని నేను గత ఖుత్బాలో చెప్పియుంటిని. ఒక వ్యక్తిలో అన్ని ప్రవర్తనలు యున్నప్పుడే అతడు ధర్మబద్ధుడగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశము గలదు. కనుక అన్ని ప్రవర్తనలను అవలంభించుటకు విశ్వాసి ప్రయత్నించవలెను. అప్పుడే ధర్మబద్ధునికి అనివార్యమైన గొప్ప ప్రవర్తనలు అతనిలో ఏర్పడవచ్చును. కాని కొన్ని ప్రవర్తనలు ఒక విశ్వాసిలో లేనిచో అతని విశ్వాస ప్రామాణికము ప్రమాదములో కనిపించును. వీటిలో అన్నిటి కంటే ముఖ్యమైనది అబద్ధముతో దూరముండుట. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లనెను. فَاجْتَنِبُوا الرِّجْسَ مِنَ الْأَوْثَانِ وَاجْتَنِبُوا قَوْلَ الزُّورِ. (అల్ హజ్:31)

మీరు విగ్రహముల మలినము నుండి దూరముండుము, అబద్ధమాడుట నుండి దూరముండుము. విగ్రహారాధనను అబద్ధముతో కలిపి మీలో సత్యము లేనిచో, సత్యమైన మాట తెలుపు అలవాటు లేనిచో ఇది కూడ విగ్రహారాధన వంటి పెద్ద పాపమేనని స్పష్టము చేసెను. ఒక విశ్వాసికి అల్లాహ్ తఆలా ఏకత్వముపై కూడ విశ్వాసముండి బాహ్యాంతర విగ్రహాల మలినములో కూడ పడియుండుట అసాధ్యము.

ఇదెంతో పెద్ద, స్పష్టమైన హెచ్చరిక. విశ్వాస ప్రకటన చేయువారు విశ్వాసులైనచో సత్యపు గొప్ప ప్రామాణికమునకు చేరవలెను. లేనిచో తన విశ్వాసము పట్ల చింతించవలెను. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా వ్యాకులతను వ్యక్తపరిచారు. దీనిని ప్రతి అహ్మదీ ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. తద్వారా మనము మన విశ్వాసములను దృఢపరచుకొంటూ దైవభీతి వైపు వెళ్ళువారమగుదుము గాక! వారిట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ అసత్యున్ని విగ్రహారాధకుని ప్రక్కన నిలిపెను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. فَاجْتَنِبُوا الرِّجْسَ مِنَ الْأَوْثَانِ وَاجْتَنِبُوا قَوْلَ الزُّورِ (అల్ హజ్:31) అనగా అపవిత్రమైన విగ్రహములతో దూరముండుము, అబద్ధములాడకుము. అబద్ధము కూడ ఒక విగ్రహమే. దానిని నమ్ముకునే వ్యక్తి దేవున్ని నమ్మడు. కనుక అబద్ధము చెప్పడంతో దేవుడు కూడ దూరమగును. పవిత్రుడగుటకు అబద్ధము, ఇతర ప్రతి రకమైన అన్యారాధనను మానవుడు వీడుట అనివార్యము.

అబద్ధమును విగ్రహమునకు ఎదురుగా ప్రస్తావించెను. వాస్తవానికి అబద్ధము కూడ ఒక విగ్రహమే. లేనిచో మానవుడు సత్యము వీడి మరో వైపు ఎందుకు పోవును. అసత్యులపై నమ్మకము ఎంత వరకు సన్నగిల్లుననగా వారు సత్యము పలికినా ఇందులో కూడ కొంత మేరకు అబద్ధము యుండవచ్చుననే ఆలోచన కలుగును. అసత్యులు తమ అసత్యమును తగ్గించాలని ఆశించినా త్వరగా దూరము కాదు. కొంత కాలము వరకు శ్రమించిన తరువాతనే

సత్యము పలుకు అలవాటు పడును.

అల్లాహ్ తఆలాను వీడి రౌతునకు తల వంచే వ్యక్తి అవివేకి అయినట్లే సత్యము, సన్మార్గమును వీడి తన స్వార్థము కొరకు అబద్ధమాడు వ్యక్తి కూడ అవివేకే. అబద్ధముపై తమ జీవితము ఆధారపడేలా చేయడం కంటే దౌర్భాగ్యామేమి యుండును. కాని తుదకు సత్యమే సఫలమగునని నేను మీకు నమ్మకం కలిగించుచున్నాను, మేలు, విజయము అతనిదే. వారిట్లనిరి. అబద్ధము వంటి మరో నీచమైన వస్తువు లేదు. నిజము చెప్పేవారు బంధించబడుతారని సర్వసాధరణముగా ప్రాపంచికులు అందురు. కాని దీనిని నేనెలా నమ్మగలను. నాపై ఏడు వాజ్యములు మోపబడినవి. అల్లాహ్ తఆలా అనుగ్రహముతో ఒక్క వాజ్యములో కూడ అబద్ధము వ్రాయవలసిన అవసరం రాలేదు. సత్యుని సహాయకుడు అల్లాహ్‌యే. సత్యవంతున్ని అతడు శిక్షించవచ్చునా. ఇటులైనచో ప్రపంచములో ఎవరు సత్యము పలుకుటకు సాహసించరు. అల్లాహ్ తఆలాపై నిజమైన నమ్మకము యుండదు. సత్యవంతులు సజీవ మృతులగుదురు. ఇట్లనిరి. నిజము చెప్పినందున శిక్షకు గురయ్యేవారు నిజము చెప్పినందున కాదు. వారి అతి రహస్య పాపముల వలన వారికి ఆ శిక్ష లభించును. వారి పాపములు, దురాక్రమముల పట్టిక అల్లాహ్ తఆలా వద్ద గలదు. వారి అనేక తప్పులు యుండును. ఏదో ఒక దాని వలన వారు శిక్ష పొందుతారు. ఇట్లనిరి. శాశ్వత పుణ్యములను అలవర్చుకోవలెను. పుణ్యములను వరుసగా చేయవలెను. క్షమాపణ కోరినప్పుడు, మానవుడు పాపముల నుండి దూరముండుటకు ప్రతిజ్ఞ చేసినప్పుడు దానిని సదా పాటించుటకు ప్రయత్నించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రాపంచికులు చిన్న చిన్న విషయములో కూడ అసత్యము పలుకుతారు. కొద్ది రోజుల క్రితం నేష్నల్ జియోగ్రాపిక్ పత్రిక వచ్చెను. అందులో అబద్ధము గురించి పెద్ద వ్యాసముండెను. మనము ఎందుకు అబద్ధమాడుచున్నామో అనే పరిశోధన అందులో యుండెను. వారు సర్వే చేయగా తెలిసినదేమనగా ప్రతి వ్యక్తి రోజు 3,4 అబద్ధములాడుతాడు. అనేక రకాల అసత్యములు గలవు. ఎవరికైనా ఏమైనా మార్గదర్శనము చేయదలచినచో సరిగ్గా చేయరు. అందులో కూడ అబద్ధము పలికెను. ఒకరిని మోసము చేయుటకు అబద్ధమాడుతారు. తమ లోపములను దాచిపెట్టుకు అబద్ధమాడుతారు. తమ గురించి తప్పుడు ప్రభావము కలిగించుటకు అబద్ధమాడుతారు. తన అహంకారము కొరకు అబద్ధమాడుతారు. ఇవి చిన్న చిన్న అబద్ధములు. పెద్ద అబద్ధములలో భాగంగా అతడిట్లు తెలిపెను. భార్యాభర్తలు వివాహేతర సంబంధములను దాచిపెట్టుటకు అబద్ధమాడుతారు. స్వతంత్రత వలన భార్యాభర్తలకు అక్రమంగా స్నేహములు ఏర్పడినప్పుడు అందుకు అబద్ధమాడవలసి వచ్చును. అబద్ధము తెలిసిపోయినప్పుడు కలహాలు మొదలగును. అనంతరం విడాకుల వరకు వెళ్లుతారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పరివీలించినచో అబద్ధమాడినందుకే మన వద్ద కూడ విడాకుల శాతం పెరిగినట్లు తేలును. ఈ ప్రాథమిక సూత్రమునే గుర్తించి మన నికాహ్ ఖుత్బాలోనే సూక్తులను పఠించాలని నిర్ణయించబడెనో వాటిలో ఈ సూక్తి కూడ గలదు. يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَقُولُوا قَوْلًا سَدِيدًا (అల్ అహ్‌జాబ్: 71) అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడుము. స్పష్టమైన, సరియైన మాట మాట్లాడుచండుము. ఇంకా ఇట్లనెను.

يُصْلِحْ لَكُمْ أَعْمَالَكُمْ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ ۗ وَمَنْ يُطِعِ اللَّهَ وَرَسُولَهُ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا

అనగా అతడు మీ కొరకు మీ కర్మలను సంస్కరించును. మీ పాపములను క్షమించును. ఎవరేని అల్లాహ్, అతని ప్రవక్తకు విధేయుడైనచో నిశ్చయముగా అతడు గొప్ప వజయము పొందినవాడగును. ఇట్లనిరి. స్వతంత్రత పేరున ముసుగులు అంతమైనప్పుడు అనుమానాలు పుట్టును. అనంతరం అపనమ్మకం కలుగును. ఆ తరువాత అబద్ధమును ఆశ్రయించవలసి వచ్చును. ఇలా ఎన్నడు అంతం కాని ఒక పరంపర మొదలగును.

ఇట్లనిరి. భార్యాభర్తల సంబంధములో సత్యమునకు అల్లాహ్ తఆలా ఎంత ప్రాధాన్యతనిచ్చినాడనగా ఎలాంటి దాగుమూతలు యుండని గొప్ప సత్యపు ప్రామాణికమును కలిగింయుండవలెను. తద్వారా మీ సంబంధములు

అనందముగా కొనసాగును. మీ పిల్లలు కూడ అనేక సమస్యల నుండి రక్షింపబడుదురు. అల్లాహ్ తఆలా మీ పాపములను కూడ క్షమించును. గొప్ప విజయము, పెద్ద పెద్ద సఫలములు కూడ అందించును. ఇది ఇస్లాం అందమైన ఆదేశము. ఇంత చెప్పినను స్పష్టమైన సత్యము పలుకని వారి కంటే దురదృష్టవంతులు మరెవరుందురు.

కనుక మన సత్య ప్రామాణికములను మనము పరిశీలించుకోవలసిన అవసరమున్నది. సాక్ష్యముల గురించి తెలపుచు అసత్యపు సాక్ష్యములు ఇవ్వకూడదని అల్లాహ్ తఆలా తెలిపెను. ఇబాదుర్రహ్మాన్ (దైవదాసుల) గురించి అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَالَّذِينَ لَا يَشْهَدُونَ الزُّورَ అనగా వారు అసత్యపు సాక్ష్యములివ్వరు. రహ్మాన్ దేవుని దాసులము కావాలని మనము కోరినచో విశ్వాసములో ముందుకెళ్లాలని మనము ఆశించినచో అసత్యము నుండి దూరముండవలెను. మన సత్యపు ప్రామాణికములు ఎలా యుండవలెనో తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మీరు హత్యలు చేయకూడదని ఇప్పుడు నేను ఉపదేశము చేయవలసిన అవసరం లేదు. ఎందుకనగా అతి దుష్టుడు తప్ప ఎవరు హత్యకు సిద్ధమగును. కాని అన్యాము కొరకు పట్టు బట్టి సత్యమును హతమార్చకూడదని నేను చెప్పుచున్నాను. ఒక చిన్న బాలునితోనైనా సరే సత్యమును స్వీకరించుము. నిజముపై నిలువుము. నిజమైన సాక్ష్యమివ్వుము. అల్లాహ్ తఆలా ఇట్లనెను. فَاجْتَنِبُوا الرِّجْسَ مِنَ الْأَوْثَانِ وَاجْتَنِبُوا قَوْلَ الزُّورِ అనగా విగ్రహముల మలినము నుండి దూరముండుము. అబద్ధము నుండి కూడ ఎందుకనగా అది విగ్రహము కంటే తక్కువ కాదు. నిజమైన దిశ నుండి మీ ముఖము మరల్చునదే మీ మార్గములో విగ్రహము. మీ తండ్రులు, సోదరులు, మిత్రులకు విరుద్ధముగానైనను నిజమైన సాక్ష్యమివ్వుము.

అల్లాహ్ తఆలా ఇట్లనెను. يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُونُوا قَوَّامِينَ بِالْقِسْطِ شُهَدَاءَ لِلَّهِ وَلَوْ عَلَىٰ أَنْفُسِكُمْ أَوِ الْوَالِدَيْنِ وَالْأَقْرَبِينَ (అన్నిసా:136) అనగా ఓ విశ్వాసులారా! మీకు, మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకు గాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటింపుము. సత్యమునకు ఇది ప్రామాణికము. నిస్సందేహముగా ఇది న్యాయమునకు కూడ ప్రామాణికమే. సత్యము లేనిదే న్యాయమును స్థాపించలేము. ఈ ప్రామాణికములు ఒక విశ్వాసి కొరకు తప్పనిసరి. సత్యమును పూర్తిగా పాటించనిదే న్యాయము ఏర్పడదని తెలిపిన అల్లాహ్ తఆలా ఇట్లనెను. لَا يَجْرِمَنَّكُمْ شَنَآنُ قَوْمٍ أَنْ صَدُّوكُمْ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ أَنْ تَعْتَدُوا ۘ وَتَعَاوَنُوا عَلَى الْبِرِّ وَالتَّقْوَىٰ (అల్ మాయిదహ్:4) అనగా మిమ్ములను పవిత్ర మస్జిద్ నుండి ఆపినందులకు మీరు ఏ జాతికి శత్రుత్వముతో అన్యాయము చేయకుము. సన్మార్గమునందును, ధర్మాచరణము నందును పరస్పరము సహాయపడుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. శత్రువుతో మర్యాదగా వ్యవహరించుట సులభమే. కాని శత్రువు హక్కులను రక్షించుట, వాజ్యములలో నీతి, నిజాయితిని వీడకపోవడం చాలా కష్టతరమని నేను నిజా నిజముగా చెప్పుచున్నాను. ఇది కేవలం వీరుల కార్యము. వారిట్లనిరి. అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో ప్రేమను ప్రస్తావించలేదు. ప్రేమ ప్రామాణికమును ప్రస్తావించెను. ఎందుకనగా తన ప్రాణ శత్రువుతో న్యాయంగా వ్యవహరించిన, సత్యమును, న్యాయమును వీడని వ్యక్తియే నిజమైన ప్రేమను పాటించగలడు.

ఒక శత్రువుకు కూడ నష్టము కలిగించుటకు అబద్ధమాడక పోవడమే ఒక విశ్వాసి సత్య ప్రామాణికము. శత్రువుతో ఇటువంటి ప్రామాణికములు యున్నప్పుడు పరస్పరం సత్యపు ప్రామాణికములు పెరిగినందున ప్రేమ ప్రామాణికములు కూడ పెరుగును. ప్రేమలో అబద్ధమాడరాదు. ఈ విషయమును అర్థము చేసుకొను అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కలిగించుగాక! సత్యమును దాటి స్పష్టమైన మాటను పాటించుటకు అనుగ్రహించుగాక!

ఇట్లనిరి. మరో ముఖ్యమైన సత్కార్యము కూడ విశ్వాసి ప్రవర్తన కావలెను. అనగా నిరాడంబరత, అహంకారము నుండి దూరముండుట. అది అల్లాహ్ తఆలా సామీప్యమును అందించును. గర్వితుల గురించి అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَلَا تُصَعِّرْ خَدَّكَ لِلنَّاسِ وَلَا تَمْشِ فِي الْأَرْضِ مَرَحًا ۖ إِنَّ اللَّهَ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُورٍ అనగా మానవుల కొరకు తమ చెంపలను గర్వముగా

ఉబ్బించకుము. భూమిపై గర్వమును ప్రదర్శించుచు తిరుగకుము. అల్లాహ్ గర్వపడువారిని ఇష్టపడడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. గర్వము నుండి షైతాన్ వచ్చెను, షైతాన్‌గా మార్చును. మానవుడు దీని నుండి దూరము కానిదే సత్యమును స్వీకరించుట, దైవ శుభమును పొందుటలో ఇది అవరోధముగా మారును. విద్యాపరంగాను, ధనములో, గొప్పతనములో, జాతి, కుటంబము, వంశము పరంగాను అనగా ఏ విధముగాను గర్వపడకూడదు. ఎందుకనగా తరచుగా ఈ విషయముల వల్లనే గర్వము కలుగును. మానవుడు ఈ గర్వముల నుండి తనను తాను పవిత్రము చేసుకోనిదే అల్లాహ్ తఆలా దృష్టిలో సత్పురుషుడు కాలేడు. షైతాన్ గర్వపడెను. ఆదమ్ కంటే తనను తాను శ్రేయస్కురుడనని భావించి, ఇట్లనెను. أَنَا خَيْرٌ مِّنْهُ ۚ خَلَقْتَنِي مِن نَّارٍ وَخَلَقْتَهُ مِن طِينٍ- దీని ఫలితము ఏమైనది. అల్లాహ్ తఆలా ఆస్థానము నుండి దూరము చేయబడెను. ఆదమ్ తన బలహీనతను అంగీకరించసాగెను. తద్వారా అల్లాహ్ తఆలా శుభమునకు వారసుడయ్యేను. అల్లాహ్ తఆలా శుభము లేనిదే ఏమియును లభించదని తెలుసినందున అతడిట్లు దుఆ చేసెను. رَبَّنَا ظَلَمْنَا أَنفُسَنَا وَإِن لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُونَنَّ مِنَ الْخَاسِرِينَ- ఈ దుఆ చదువుచుండవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన జమాఅత్‌నకు సూచించిరి. నేడు మనము తుది దశకంలో యున్నాము. నరకము నుండి తప్పుకొనుటకు, అల్లాహ్ తఆలా కరుణను పొందుటకు ఈ దుఆలు అధికంగా చేయవలసిన అవసరమున్నది.

ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతనిని అవలంభించుచు వారు తెలిపిన మార్గమును అనుసరించుచు సర్వ పాపముల నుండి దూరముండుచు అన్ని గొప్ప ప్రవర్తనలను పాటించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా సామీప్యమును అందించు విధముగా మన సత్యపు ప్రామాణికములు యుండుగాక! అల్లాహ్ తఆలాకు ఇష్టమైన విధముగా మన నిరాడంబరత ప్రామాణికములు యుండుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన విధముగా మనము వారి జమాఅత్ సభ్యులము అగుదుము గాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.....................................................................

.....................................................................

.....................................................................